

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 11 అక్టోబర్ 2025 | పేజీలు : 10


## ఓట్ చోరీ. సంతకల సేకరణ. అనే కార్యక్రమం ప్రారంభించిన. శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ కార్యకర్తలతో సమావేశమై ఎమ్మెల్యే స్వగృహం లో ఈరోజు భారతదేశంలో బీజేపీ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అయితే బలంగా ఉందో ఆ ప్రాంతాల్లో బీజేపీ పార్టీ ఓట్ చోరీ కి పాల్పడి అధికారం గద్దెనెక్కిందని ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పార్టీ అగ్ర నాయకు రాహుల్ గాంధీ. బీజేపీ ప్రభుత్వం పై ఓట్ చోరీ పై పోరాటం బిజెపి పార్టీ చేస్తున్న మోసాలు గ్రామ గ్రామానికి చేరాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ యుక్క ఆదేశాల మేరకు ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణకు ప్రారంభించిన

## 42 పిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు 42 పిట్ మెంట్ తొ పి.ఆర్. సి. (పి అర్సీ)ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం మెదక్ జిల్లా లోని ఏడుపాయల వనదుర్గ మాత ప్రాంగణంలో మండలం, రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించారు.




# మళ్లీ కల్లాలొస్తున్నాయ్

### ‘ఉపాధి’లో నిర్మాణానికికేంద్రం అంగీకారం ?

### జిల్లా రైతులకు చేకూరనున్న లబ్ధి ?

### గతంలో 2,500 కల్లాల నిర్మాణం



**మెదక్**

రైతులు పంట ఉత్పత్తులను ఆరబోసుకోవడానికి వీలుగా ఉపాధి హామీ పథకంలో కల్లాల నిర్మాణానికి తాజాగా కేంద్రం అంగీకారం తెలిపింది. దీంతో జిల్లాలోని రైతులకు లబ్ధి చేకూరనుంది. గతంలో రెండేళ్లపాటు అమలులో ఉన్న ఈ పథకం కింద జిల్లావ్యాప్తంగా సుమారు 2,500 మంది రైతులు కల్లాలు నిర్మించుకున్నారు.

ధాన్యం ఆరబెట్టుకోవడానికి సరైన స్థలం లేకపోవ డంతో ఇళ్ల ఎదుట, సమీపంలోని రహదారులపై రైతులు ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారు. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత రెండేళ్లుగా రోడ్లపై ఆరబోసిన ధాన్యం కుప్పలు ఢీకొని జిల్లాలో సుమారు 8 మంది మృతిచెందగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. అలాగే రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసినందుకు 10 మందికిపైగా రైతులపై పోలీస్ కేసులు నమోదయ్యాయి. ధాన్యాన్ని ఆరబెట్టడానికి గాను అద్దె ప్రాతిపదికన టార్పాలిన్లు తీసుకుంటున్న వారు ఏటా కనీసం రూ. రెండు నుంచి రూ.మూడు వేల వరకు నష్టపోతున్నారు.


**అర్ధంతరంగా ఆగిన నిర్మాణాలు**

ఈ పథకం అమలులో ఉండగానే జిల్లా పరిధిలో 550 మందికిపైగా రైతులు ఎంపీడీఓ కార్యా ల యాల్లో దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు కొందరు నిర్మాణాలకు సంబంధించి ముగ్గు పోసుకొని పునాదుల తవ్వకాలు చేపట్టారు. ఈక్రమంలో అర్ధంతరంగా కల్లాల నిర్మాణ పథకాన్ని కేంద్రం రద్దు చేసింది. ఈ పథకాన్ని ప్రారంభించిన ఏడాదిన్నరకే రద్దు చేసిన కేంద్రం, పలువర్గాల విజ్ఞప్తి మేరకు తాజాగా అంగీకరించింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి పెద్ద సంఖ్యలో రైతులు కల్లాలు నిర్మించుకోనున్నట్లు సమాచారం.

**ఇబ్బంది పడుతున్నాం**

కల్లాల నిర్మాణానికి సంబంధించి కేంద్రం వెంటనే అనుమతులు మంజూరు చేయాలి. ఈ పథకాన్ని రద్దు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డాం. రోడ్లపై ధాన్యం ఆరబోస్తున్న క్రమంలో ప్రమాదాలు సైతం జరిగాయి.

# 42 పిట్ మెంట్ తొ పి.ఆర్. సిని అమలు చేయాలి






తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు డిమాండ్

**మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి) 10 అక్టోబర్ :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు 42 పిట్ మెంట్ తొ పి.ఆర్. సి. (పి ఆర్సీ)ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం మెదక్ జిల్లా లోని ఏడుపాయల వనదుర్గ మాత ప్రాంగణంలో మండలం, రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గం, తెలంగాణ (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (106) శాఖల ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృత మైన చర్చ అనంతరం ఈ క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 1. 01-07-2023 . 8 (పే రివిజన్ కమిషన్ రిపోర్ట్) 2 వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు 42% పిట్ మెంట్ ను ఇచ్చి తెలంగాణ రెండవ పి.ఆర్.సి. (పి ఆర్సీ) ని వెంటనే అమలు చేయాలని తీర్మానించనైనది ರಿ 2.1 (5) 4. 2 (01-07-2023, 01-01-2024, 01-07-2024, 01-2025, 01-07-2025) పెండింగ్ ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించనైనది. 3. ప్రభుత్వం ప్రకటించిన మేరకుబీ ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం ( ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) విధి విధానాలను ను వెంటనే అమలు పరచాలి. 4. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సీపీఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ (ఒపీఎస్)ను పునరుద్ధరణ చేయాలని తీర్మానించనైనది! 5. ఉద్యోగ గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్సనర్స్ (64) సమస్యల పై సానుకూలంగా స్పందించి (25 డిమాండ్లను కొంత మేరకు పరిష్కరించి నందున) రాష్ట్ర ప్రభుత్వానికి కృత్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది. 6. ఇంకను కొన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలిబీ అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. డీజిల్ ధరలు రెట్టింపు అయినందున కనీసం రూ.50 వేలకు పెంచాలని తీర్మానించనైనది 7. జిల్లాల శాఖలు మరియు ఫోరమ్స్ ల ఆఫీసు భవనాలకు సంబంధించి ల్యాండ్ అలాట్ మెంట్ నిర్మాణం తదితర విషయాలపై సత్వరం ప్రాసెస్ చేయవలసిందిగా ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది 8. 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ లోపుగా పూర్తి స్థాయిలో చేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానించనైనది. 9. సెంట్రల్ అసోసియేషన్ కు సంబంధించిన ఈ రోజు వరకు జరిగిన ఆర్టిక ఆర్థిక లావాదేవీలు, జమ, ఖర్చులు బ్యాంక్ స్టేట్ మెంట్ ఆధారంగా ఈ రోజు వరకు నిశితంగా పరిశీలించి, చదివి వినిపించినందున అన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది. పై తీర్మానాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు: బి.శ్యామ్, కోశాధికారి, ఎం.ఉపేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు: ఏ, జగన్మోహన్ రావు, ఎస్. సహదేవ్, ఎం. రామకృష్ణ గౌడ్, ఎస్.నరహరి రావు, ప్రొ. జి. మల్లేశం, సెక్రటరీస్: ఏ పరమేశ్వర్ రెడ్డి 2 శ్రీమతి శిరీష, కె. శ్రీనివాస్ రెడ్డి, డా.టి.హరికృష్ణ, పి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్: కె. కిరణ్ కుమార్, వి. సురేశ్, పబ్లిసిటీ సెక్రెటరీస్: అస్నాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, ఆఫీస్ సెక్రెటరీస్ : ఆర్, శ్రీనివాస్ మూర్తి, టి.వి. ప్రసాద్, శ్రీమతి, కిరణ్మయి, కల్చరల్ సెక్రెటరీస్: ఆర్. కోటాజీ, రాజేష్ కుమార్, స్పోర్ట్స్ గేమ్స్ సెక్రెటరీస్ : బట్టు గోపి, గంప శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులు: పి.యాదగిరి, శ్రీమతి. పూనమ్, శ్రీమతి నవీన్ జ్యోతి, మొహమ్మద్ మోహియుద్దీన్, బక్క శ్రీనివాస్, టి. లక్ష్మణ్ గౌడ్, మహిళా చైర్మన్: డా. జి. దీపారెడ్డి కన్వీనర్: శ్రీమతి జె. సుజాత, కోశాధికారి: శ్రీమతి శాంతి శ్రీ. మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఏ. విఠల్, సి. హెచ్, నాగభూషణం మరియు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు డిపార్ట్మెంట్ ఫోరమ్స్ అధ్యక్ష మరియు మహిళా విభాగాల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం

## శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** మనం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు.మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ రోజుల్లో చాలామంది అధిక బరువు తో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, తీపి వినియోగిం చడమేనని పేర్కొన్నారు.తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే వండే, విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుప్రత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని30 ఏళ్లు దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారుల కు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఆకట్టుకున్న హెచ్ఎం పాట:కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి.

ఏఎస్ఐ గాలయ్య




**అల్లాదుర్గం అక్టోబర్ 10 ( ప్రజాజ్యోతి )** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ గాలయ్య సూచించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జాతీయ రహదారిపై శుక్రవారం వాహనదారులకు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ పాటు వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రాంగ్రోట్లో ప్రయాణం చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని పేర్కొన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి..పలువురి అరెస్ట్

: ఎస్సై మహేష్




**సిర్గాపూర్ అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గాం తండాలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో ఎస్సై మహేష్ సిబ్బందితో కలిసి శుక్రవారం వేకువ జామున రాత్రి ఒంటి గంటకు దాడి చేసి నలుగురు వ్యక్తులను, పేక ముక్కలు, రూ.3250/ (మూడు వేల రెండు వందల యాభై) స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ... అంతర్గాం తండాలో మూడు ముక్కల పేకాట (3 కార్డ్స్) ఆడుతున్నారానే కచ్చితమైన సమాచారం రావడంతో మెరుపు దాడి నిర్వహించమని అన్నారు. పేకాట స్థావారంలో 3250/- రూ, 52 ప్లేయింగ్ కార్డ్స్, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నెమోదు చెయ్యడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరు కూడా పేకాట ఆడి జైలు పాలు అయ్యి జీవితాలు నాశనం చేసుకో వద్దని, జైలుపాలు కావొద్దని మీ కుటుంబాలను వీధి పాలు చేసుకోవద్దని ఎస్సై మహేష్ హెచ్చరించారు. ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది సీతారాం, విష్ణు వర్ధన్ రెడ్డి, ఫర్హాన్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో అగ్గిరాజేసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీలో అగ్గిరాజేశాయి. ఉప ఎన్నికలో పోటీ చేయాలని భావించిన నేతలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. టికెట్ ఆశించి భంగపడిన మాజీ ఎంపీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అలకబూనారు. ఆయనను బుజ్జగించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు.

# లోకల్ బాడీ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నాం

**అశోక పాటిల్ బిజెపి సీనియర్ నాయకులు**

**జహీరాబాద్, అక్టోబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )**తెలంగాణ రాష్ట్రంలో ఈ నెలలో జరగాల్సిన గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు మరోసారి ప్రభుత్వ నిర్వాహక వైఫల్యానికి నిదర్శనంగా మారాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ప్రాథమికమైన లోకల్ బాడీ ఎన్నికలను కూడా పారదర్శకంగా, నిర్వహించడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి సీనియర్ నాయకులు అశోక్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థలను బలహీనపరచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విమర్శించారు, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై కోర్టు కేసులు వేసి, ఎన్నికల ప్రక్రియను స్టే ద్వారా వాయిదాతో రాజకీయ పబ్బం గడుపాలని యోచిస్తుందని, బీసీలను రాజకీయంగా అణచివేయాలనే ప్రయత్నంగా కనిపిస్తుందని అన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయని, ప్రత్యేక అధికారులు ఉన్న ఎలాంటి నిధులు విడుదల కావడం లేదని, ఇక స్థానిక ఎన్నికలు నిర్వహించ పోకపోవడం వలన గ్రామాభివృద్ధి మరింతగా అగమ్యగోచ రంగా మారనుంది ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టు కొని బీసీలకు 42 రిజర్వేషన్లు రాష్ట్రంలో అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధించాలని.. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.



# సొంత నిధులతో నూతన బోరు మోటర్ అందజేత,,

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 10:** శివ్వంపేట మండల కేంద్రంలో పదో వార్డులో సుమారు గత 15 రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు సప్లై నిలిచిపోవడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తీసుకున్న మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి పదో వార్డులో నూతన బోర్ ను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాలు శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ పంబల సంతోష్, సింహం, లక్ష్మీనారాయణ, దొడ్లె అశోక్, ఖదీర్, కాముని నాగేష్, దొడ్ల అశోక్, దేవన బోయిన వెంకటేష్, భూమేష్, సోమసాని ఆంజనేయులు, జోగని లక్ష్మణ్, సత్యా గౌడ్, కాలనీవాసులు ఉన్నారు,



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 10:** శివ్వంపేట మండలం పోతుల బొగుడ గ్రామంలో పోసాని మైసయ్య మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000. వేల రూపాయలు గ్రామస్తుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్రాల పెంటా గౌడ్, పత్రాల ప్రశాంత్ గౌడ్, పత్రాల శ్రీకాంత్ గౌడ్, పత్రాల స్వామి గౌడ్, పందుల వెంకటేష్, చాకలి రవి, పందుల వెంకటేష్, పోసాని శ్రీకాంత్, మెట్టు బాబు, మంద మైసయ్య, మంద నర్సింలు,దాసరం కిష్టయ్య, మెట్టు బాలేశ్, కూచం లక్ష్మణ్, గడ్డం రవి, చింతకింది పోచయ్య, చాపల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్10** మహమ్మద్ నగర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున ప్రారంభించారు మండల పరిధిలోని తునికి మహమ్మద్ నగర్ దేవులపల్లి పాంపల్లి బూరుగడ్డ కంచనపల్లి తదితర గ్రామాలలో పిఏసిఎస్ సీఈవో దుర్గా గౌడ్ వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు ఈ సందర్భంగా దుర్గాగౌడ్ మాట్లాడుతూ వడ్లు ఏ గ్రేడ్ కు2389 రూపాయలు బి గ్రేడ్ అయితే 2369 రూపాయలు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో సీఈఓ సుధాకర్ వెంకట్ రెడ్డి సాయి గౌడ్ కొండల్ రెడ్డి విష్ణు రెడ్డి ప్రభాకర్ చారి సుధాకర్ నరసింహారెడ్డి సత్తయ్య సత్య గౌడ్ లక్ష్మణ్ సిబ్బంది విష్ణు అనిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఓట్ చోరీ. సంతకల సేకరణ. అనే కార్యక్రమం ప్రారంభించిన.

**శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**కల్హే ర్. 10. అక్టోబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ కార్యకర్తలతో సమావేశమై ఎమ్మెల్యే స్వగృహం లో ఈరోజు భారతదేశంలో బీజేపీ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల అధికారులతో కుమ్మకై కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అయితే బలంగా ఉందో ఆ ప్రాంతాల్లో బీజేపీ పార్టీ ఓట్ చోరీ కి పాల్పడి అధికారం గద్దెనెక్కిందని ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పార్టీ అగ్ర నాయకు రాహుల్ గాంధీ. బీజేపీ ప్రభుత్వం పై ఓట్ చోరీ పై పోరాటం బిజెపి పార్టీ చేస్తున్న మోసాలు గ్రామ గ్రామానికి చేరాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ యొక్క ఆదేశాల మేరకు ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణకు ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారం అడ్డం పెట్టుకొని కేంద్ర ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఇక్కడైతే బలంగా ఉందో బడుగు బలహీన వర్గాల ఓట్లను తొలగించి బహు బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని భావించిన బిజెపి పార్టీ వాళ్ల ఓట్లను తొలగించి అధికార గద్దెనెక్కిందని ఎమ్మెల్యే అన్నారు కర్ణాటక రాష్ట్రంలో ఒకే ఇంటి నంబర్ తో ఒకే ఇంట్లో 80 నకిలీ ఓట్లను తయారు చేశారని ఇలాంటివి కేవలం కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో బిజెపి పార్టీ ఇలానే చేసిందని ఎమ్మెల్యే అన్నారు నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో బి ఆర్. ఎస్. ప్రభుత్వం మాజీ మంత్రి హరీష్ రావు గారు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ యొక్క పదివేల ఓట్లను తొలగించి వికారం అడ్డుపెట్టుకొని ఉప ఎన్నికల్లో విజయం సాధించారని ఎమ్మెల్యే ఆరోపించారు ఈ సంతకాలను అక్టోబర్ 15 లోపల ఏఐసీసీ కేంద్రానికి పంపాలని కావున గ్రామ గ్రామంలో ప్రతి వార్డులలో సంతక సేకరణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు, బీసీ సెల్ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంతక సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగి